నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
శుక్రవారం
15 । ఆగస్టు,2025

# నియోజకవర్గంలో భారీ వర్షానికి, వరదలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టిన కాంగ్రెస్





**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 14:-**గత రెండు రోజులుగా మిర్యాలగూడలో కురిసిన అకాల భారి వర్షాల కారణంగా ముంచెత్తిన కాలువలు వరదలు ప్రజలకు ప్రమాదంగా మారకుండా తిరుపతిలో ఉన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణంలో, అన్ని మండలాలలో డ్రైనేజ్ కాలువలను, కాలువల వరదనీటిని మళ్ళించి జేసీబీలతో శుభ్రం చేయించారు. అలాగే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చారు దీంతో ప్రజలు వారిని అభినందించారు. గతంలో వర్షాలు వచ్చినప్పుడు వరద నీటితో చాలా ఇబ్బందులు పడేవారు, అత్యవసర సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షాన నిలబడ్డారని హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి. మొయిజ్, షేక్ అబ్దుల్లా, తక్కెలపాడులో గుండు నరేందర్, దామరచర్లలో గాలం శ్రీనివాస్, కిరణ్, నర్సింహారెడ్డిలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎంమ్మెల్యేకు సన్మానం



**జన్నారం, నవభూమి :-**భారీవాహనాల రాకపోకలకు కృషిచేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు పటేల్ ను బుధవారం మధ్యాహ్నం వర్తక సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వోజ్జల వామన్ కుమార్, ప్రధాన కార్యదర్శి జక్కు రమేష్, కోశాధికారి శివరామకృష్ణ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



చేగుంట ఆగస్టు 15 నవ భూమిమైనంపల్లి గార్డెన్ లో జరిగిన చేగుంట మండల కేంద్రానికి చెందిన కామారం నర్సింలు కుమారుడు సందీప్ కుమార్ వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లిచేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అయిత పరంజ్యోతి.లి చేగుంట ఎంపిడిఓ చిన్నరెడ్డి,విజయ్ కుమార్,శ్రీశైలం, ఒలియా నాయక్,తల ా రి లింగం,శ్రీను,చేగుంట మండల పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేత్రదానం అభినందనీయం



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 13:-**కుటుంబ సభ్యుడు మరణించిన బాధలోనూ ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సదుద్దేశంతో నేత్రదానానికి ముందుకు ం ా వ డ ిం అభినందనీయమని మిర్యాలగూడ డైమండ్ నేత్ర నిధి ప్రతినిధి మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామానికి చెందిన మచ్చ వెంకటేశ్వర్లు(67) బుధవారం తెల్లవారుజామున మరణించగా వెంటనే లయన్స్ క్లబ్ సభ్యులు మంగతాయారు మచ్చ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో నేత్రదానం గురించి వివరించారు. డైమండ్ నేత్రనిధి ఐ బ్యాంకు టెక్నీషియన్ బచ్చలకూర రమేష్ సంప్రదించడం జరిగిందన్నారు. మచ్చ వెంకటేశ్వర్లు రెండు నేత్రాలను సేకరించి డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ కు పంపించారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ధన్యవాదం తెలిపారు.

## డైమండ్ బేకరీ ఆధ్వర్యంలో 500 మంది పేదలకు అల్పాహార వితరణ



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 13:-**మిర్యాలగూడ మునిసిపల్ కాంప్లెక్స్ డైమండ్ బేకరీ స్వీట్స్ హౌస్ ముందు డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు, సీనియర్ లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ మా శెట్టి గీత ల తనయుడు ధర్మతేజ అఖిల లకు శ్రీరామ్ పుట్టిన రోజు పురస్కరించుకొని బుధవారం సుమారు 500 మంది నిరుపేదలకు వితరణ నిర్వహించారు. ప్రకాష్ క్యాటరింగ్ సహకారంతో ఇడ్లీ, వడ, ఉప్మా, స్వీట్లను 500 మంది అభాగ్యులకు, పేదలకు అందజేశారు. పేదలకు తమ వంతు చేయూత అందించేందుకు దాతలు ముందుకు రావాలని మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ కోరారు. శుభ కార్యక్రమాలు జరుపుకుంటున్న తరుణంలో దాతృత్వం వహించి అభాగ్యులను ఆదుకునేందుకు ఉచిత అల్పాహార వితరణ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రకాష్ క్యాటరింగ్ స్టాఫ్, రోజా, వంశీ పాల్గొన్నారు.

## బహుమతులకు దాతల సహకారం అభినందనీయం

### మన ఊరు మన బడి

ప్రాథమిక ఉన్నత పాఠశాల దోస పహాడ్ యందు ఆగస్టు 15వ తారీఖున జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల యందు విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం జరిగింది. క్రీడల్లో వివిధ ఆటల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల కొనుగోలు కోసం. గ్రామానికి చెందిన దాతలు 6000 రూపాయల నగదును, శ్రీదొంగరి యుగంధర్ గారు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు 2000ల రూపాయలు, శ్రీ మేకల శ్రీనివాస్ గారు మాజీ సర్పంచ్ 2000ల రూపాయలు శ్రీ చెన్ను ప్రభాకర్ రెడ్డి గారు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు 2000ల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. వారికి పాఠశాల తరఫున ధన్యవాదాలు.

## భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**జన్నారం, నవభూమి:-** సిపిఐ తెలంగాణ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం గోడప్రతులు విడుదల చేశారు.ఖలీందర్ అలీఖాన్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ ఆగస్టు 20 నుండి 22 వరకు హైదరాబాదులో జరగబోయే తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈ మహాసభలలో రాష్ట్ర ప్రజా సమస్యలపై మరియు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదే రకంగా ఎర్రజెండా పార్టీలు ఎప్పుడైనా ప్రజల పక్షపాతమే గాని ప్రజల యోగక్షేమాల వైపే ఆలోచిస్తాయి మేధావులు కార్మిక కర్షకులు విద్యార్థులు ప్రజలు ఈ మహాసభల విజయవంతంలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరుగుతోంది అదే రకంగా కమ్యూనిస్టులకు ఆమోగమైన చరిత్ర ఉందని ఆ చరిత్ర సాక్షిగానే జరగబోయే మహాసభలు నిలువుటద్దమని తెలియజేశారు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వము కేవలము కొంతమంది గుప్త పెట్టుబడిదారులకు దేశ సంపదను దోసి పెడుతుందని ఎద్దేవా చేశారు. రేపు జరగబోయే మహాసభలలో కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి తిరుపతి,జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, చాడ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను పట్టిపీడిస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు

- రోజువారి కూలీలే వీరి టార్గెట్
- రాత్రి 9 గంటల వరకు డబ్బులు వసూలు
- పేద ప్రజల గోస వర్ణాతీతం
- Tmsf రాష్ట్ర అధ్యక్షులు రణపంగ శ్రవణ్ పూలే



మండలంలోని పేద ప్రజల అవసరాలని ఆసరాగా తీసుకొని పలు మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు పేద ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్నాయి మధ్యవర్తుల ద్వారా ప్రజలకు డబ్బు ఆశ చూపించి రోజువారీ కూలి చేసుకునే మధ్యతరగతి %SC. ST. BC% కుటుంబాలని టార్గెట్ చేస్తూ ఊరిలో ఒక మధ్యవర్తిని ఎంపిక చేసుకొని ఐదు నుంచి పది మంది సభ్యులతో కూడిన ఒక గ్రూప్ ఏర్పాటు చేసి కమిషన్ ఇన్సూరెన్స్ పేరు మీద సుమారు 5000 వరకు కట్ చేసుకొని మిగతా రూపాయలు బెన్ఫిషర్ కు ఇచ్చి ప్రతి నెల 4 నుండి 5వ తారీఖు లోపు కట్టమని ఆదేశించి ఒకవేళ చెల్లించకపోతే రానున్న కాలంలో సిబిల్ స్కోర్ తగ్గుతుందని ఫ్యామిలీలో పిల్లలకు కూడా నోటీసులు వస్తాయని.ఒకరు కట్టకుండా భవిష్యత్తుకు ఇబ్బంది అవుతుందని బెదిరిస్తూ గ్రూపులోని నలుగురు కట్టి ఒకళ్ళు కట్టకుండా మొత్తం గ్రూప్ సభ్యుల మీద మానసిక ఒత్తిడి తీసుకువచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నారు ఒకవేళ సమయానికి కట్టని యెడల రాత్రి 9 గంటల వరకు వారి ఇంటి ముందు ఉండి ఇప్పుడు డబ్బులు కడితేనే మేం వెళతాము లేనియెడల మీ ఇంటికి తాళం వేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున మైక్రో ఫైనాన్స్ కంపెనీలను సంబంధిత అధికారులు చట్టరిత్త చర్యలు తీసుకోగలరని రణపంగాశ్రవణ్ పూలే పెన్ పహాడ్ మండలంలో విలేకరులకు తెలియజేశారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా కొరత ఉందని కొంతమంది రాజకీయ అధికారం కోల్పోయిన పార్టీ నాయకులు ఆరోపణ



సిరిసిల్ల ఆగస్టు 14 నవ భూమి బ్యూరో :సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది ని ఎగేస్తూ కృత్రిమంగా భయానకం సృష్టించి యూరియా అందిచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది తెలంగాణ రాష్ట్రం లో ఇంచుమించు 50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే ఇప్పటి వరకు 30లక్షల టన్నులు వచ్చిందన్నారురాజన్న సిరిసిల్ల జిల్లా కు 22వేల మెట్రిక్ టన్నులు అవసరం అయితే ఇప్పటి వరకు 13 న్నర వేల మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు ఆది కూడా ఈ నేల చివరి వరకు అవసరం అయితే మధ్యలోనే అంటే ఆగస్టు 15లోపే పంపిణీ జరిగింది అది కూడా ప్రభుత్వ గిద్దంగుల ద్వారా గాని ప్రాథమిక వ్యవసాయ కేంద్రల ద్వారా గానిమహిళా సంఘలా ద్వారా గాని పంపిణి చేయడం జరిగింది దాదాపు ఇంచుమించు 65% పంపిణీ చేయడం జరిగిందన్నారు. యూరియా ఎక్కువ కావడానికి కారణం గత సంవత్సరం అంటే జులై 2024 లో పాడి ఎక్కువ జరిగిందన్నారు 70 వేల ఎకరాలు ఈ సంవత్సరం ఒక లక్ష ముప్పై ఐదు వేలఎనభై ఎకరాలు పండించిన్నారుదీని వల్ల 1లక్ష ముప్పైఎనిమిది వేల పాడి జరిగింది దీని వల్ల యూరియా అవసరం ఎక్కువ ఉంది. దీని ద్వారా మహిళా సంఘాల ద్వారా వివిధ రకాలుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు,కొంతమంది రాజకీయ పబ్బం గడుపొడానికి ప్రభుత్వం పై బురద జల్లే విధంగా యూరియా కొరత ఉంది అని పబ్బం గడుపుతున్నారు నిజంగా వాళ్లకి తెలియదు వ్యవసాయం ని పండుగ చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.వ్యవసాయం దండుగా అన్నది గత ప్రభుత్వం చెప్పిన మాట రైతులకు రుణ మాఫీ ఇస్తూ సన్న వడ్లకు 500బోనస్ ఇస్తూ వస్తున్నా ఘనతా కాంగ్రెస్ ప్రభుత్వానిది మళ్ళీ రెండు లక్షల రుణ మాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిది.

కృత్రిమ కొరత స్పష్టించి అల్లర్లు స్పష్టించే ఉద్దేశం గత ప్రభుత్వ నాయకులు చేస్తున్నారన్నారు రైతులకు విజ్ఞప్తి చేస్తూ యూరియా కూడ అవసరానికి మించి కొందరు ఇండ్లలో దాస్తూ న్నట్లు తెలిసింది వీటి వల్ల కూడా ఇబ్బంది కలుగుతుంది,కొంతమంది రాజకీయ నాయకులు ఉద్దేశ్య పూర్వకంగా సైకోలా వ్యవహారించి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లాలని చేస్తున్నారని అన్నారు. దయచేసి రైతులకు విజ్ఞప్తి రైతులు యూరియా ఖచ్చితంగా వస్తది నాట్లు వేసే దిశలోనే ఉన్నందున రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కనిమేని చక్రధర్ రెడ్డి, వైద్య శివప్రసాద్, గడ్డం నర్సయ్య, యెల్లే లక్ష్మీనారాయణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, కల్లూరి చందన, ఆడెపు చంద్రకళ, కుడిక్యాల రవికుమార్, ఆడెపు ప్రభాకర్, రెడ్డి నాయక్, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు



**సిరిసిల్ల ఆగస్టు 14 : నవ భూమి బ్యూరో :** జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద వీడియో కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ,లి కేంద్ర కార్మిక శాఖ ద్వారా బీడీ కార్మికులు, లైమ్ స్టోన్ %డ% డోలో మైట్ ఖనిజాల కార్మికులు, మైకా మైనింగ్ కార్మికులు, ఐరన్ ఓర్ , క్రోమ్ ఓర్ మైనింగ్ కార్మికులు, సినీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా పరిధిలో బీడీ కార్మికుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 6 నెలల పాటు బీడీ కార్మికులుగా పని చేసిన వారు, వార్షిక ఆదాయం 1,20,000 లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉంటారని అన్నారు. నేషనల్ స్కాలర్ షిప్ క్రింద 1 నుంచి 4వ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, 5 నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు 1500, 9 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు 2 వేల రూపాయలు, ఇంటర్ పిల్లలకు 3 వేల రూపాయలు, డిగ్రీ, పిజి డిప్లమా కోర్సుల చదివే పిల్లలకు 6 వేల రూపాయలు, ఐటిఐ పాలిటెక్నిక్ చదివే పిల్లలకు 8 వేల రూపాయలు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చేసే పిల్లలకు 25 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందని అన్నారు. 1 నుంచి 10వ తరగతీ వరకు చదివే విద్యార్థులు ఆగస్టు 31 లోపు,ఇంటర్ పై చదువు చదివి విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలందరూ ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తులు ఆగస్టు 31 లోపు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హత గల బీడీ కార్మికుల పిల్లలందరూ స్కాలర్షిప్స్.గవర్నమెంట్.ఇన్ , జాతీయ స్కాలర్షిప్ కోర్ట్ నందు దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ఉప సంక్షేమ కమిషనర్ సాగర్ ప్రధాన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్లు కేంద్ర సంక్షేమ ఆసుపత్రి డా.మహేందేర్, డా.మధుకర్, డా.వెంకటేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్ జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్ అదనాపు డిఆర్డిఏ శ్రీనివాస్ ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు






**కాటారం,ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:**కాటారంమండల కేంద్రంలోని విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం రోజున ముందస్తు గా కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు వేసిన గోపికలు,శ్రీకృష్ణుడి వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ విద్యా సంస్థ చైర్మన్ బుర్ర వెంకటేష్ గౌడ్,ప్రిన్సిపాల్ సుజ రాణి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు 18న కలెక్టరేట్ ముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ధర్నా

### సీఐటియు యూనియన్ నేతలు గౌతంరెడ్డి, పార్వతి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 14:-** అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యల పరిష్కారానికి ఈ నెల 18న నల్లగొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతకు గురువారం సమర్పించిన మెమోరాండంలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతిలు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్కూల్ ఎడ్యుకేషన్, పిఎం శ్రీ విద్య అంగన్వాడీల్లో నిర్వహించాలని, విద్యాబోధన బాధ్యత టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలని కోరారు. విద్యా వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అదనంగా టీచర్స్, హెల్పర్లకే ఇవ్వాలని కోరారు. ఆరు సంవత్సరాల లోపుపిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో ప్రవేశం కల్పించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అనుమతి ఇవ్వవద్దన్నారు. టీచర్స్, హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు కోరారు. ఆయా సమస్యల సాధనకు దశలవారి పోరాటంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు చేసే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ, ఎం ప్రమీల, టి.అరుణ, ఉమా, గాయం ప్రమీల, రాధాబాయి, స్వరాజ్యం, విజయ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 14:-** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో గురువారం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీని మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లే ఓవర్ నుండి రౌండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశ ప్రజలు, యువకులు, విద్యార్థులు దేశ అభివృద్ధి సంక్షేమంలో భాగస్వామ్యం చేయడం కోసం ఘర్, ఘర్ తిరంగా పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ దేశ రక్షణ కోసం సిద్ధంగా ఉండాలని, ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ శక్తి సామర్థ్యాలు ప్రపంచానికి చాటి చెప్పామని, ప్రతి ఒక్కరూ స్వాతంత్ర సమర వీరుల చరిత్రను తెలుసుకోవాలని వారి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బంటు సైదులు, రేపాల పురుషోత్తంరెడ్డి, కె.సత్యప్రసాద్, సజ్జల నాగిరెడ్డి, కొండేటి సరిత, ఎడ్ల రమేష్, టి.హనుమంతరెడ్డి, చిల్లంచర్ల అభి, బంటుగిరి, పెద్దబోయిన వెంకటరమణ, కంచకొమ్ముల వేణు, పేదమంభరత్, జె.రవి, డి.మేశ్యనాయక్, చల్లమల సీతారాంరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మూల రాజిరెడ్డి, గుండ్లపల్లి శ్రీకాంత్, పల్ల శ్రీను, బంటుగిరి, భాగ్యమ్మ, మహేశ్వరం, యాదమ్మ, బొట్టు సోములు, కొండేటి శేఖర్, ఎస్ కే భాష, నవీన్, అశోక్, రవి, ప్రసాద్ లున్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు14 ( నవ భూమి ):** మండల పరిధిలోని ధూపహాడ్ నాగులపాటి అన్నారం. అన్నారం బ్రిడ్జి. గ్రామాలలో గురువారం బోనాల పండుగ నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు డీజే పాటలతో బోనాలతో ఊరేగింపు ద్వారా వెళ్లి గ్రామ దేవతల వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఆయా గ్రామాల ప్రజలు కొలుస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు. ముత్యాలమ్మ. బొడ్రాయి చుట్టూ ప్రభ బండ్లతో ప్రదక్షణం చేశారు. నాగులపాటి అన్నారం. అన్నారం బ్రిడ్జి గ్రామాలలో సొంత ఖర్చులతో బోనాల పండుగ కనకదుర్గమ్మ పండగ నిర్వహించిన దాత తండ ఎల్లయ్య ను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు. గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

## కల్వరాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ చేసిన మండల విద్యాధికారి నరసింహ, విజయ్ కుమార్



**వీపనగండ్ల, ఆగస్టు 15 నవభూమి:** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విజయ్ కుమార్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరసింహ, పాఠశాల ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, శేఖర్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయ్ కుమార్ తల్లిదండ్రులైన భక్తుల రామచంద్రమ్మ, బత్తుల శివన్న జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్టు అందించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
శుక్రవారం
15 । ఆగస్టు,2025

# సిసి కెమెరాలను దొంగిలించిన దొంగను పట్టుకున్న పోలీసులు



**రామకృష్ణాపూర్-నవభూమి:**పట్టణ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామసమీపంలో గల అడవిలో జంతువుల కదలికలను గుర్తించేందుకు అమర్చిన సిసి కెమెరాల దొంగిలించిన దొంగను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం అడవిలో చెట్లకు అమర్చిన రెండు కెమెరాలను గత నెలలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుపోయారని రెండు కెమెరాల విలువ సుమారుగా 40,000/- వేల రూపాయల వరకు ఉంటుందని బీట్ అధికారి మోటాపలుకుల శ్రీనివాస్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.దర్యాప్తులో భాగంగా బొక్కలగుట్ట గ్రామంలోనీ గల పలు సిసి కెమెరాలను క్షుణ్ణలింగా పరిశీలించగా, అట్టి కెమెరాల పుటేజీలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనపడగా కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అతనికోసం గాలించి గురువారం దొంగను చాకచక్యంగా పట్టుకొని, అతని వద్ద నుండి దొంగలించబడిన రెండు కెమెరాలను స్వాధీనం చేసుకుని గౌరవ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించామని తెలిపారు.నేరస్తుడు సంద్ర రవీందర్.పులిమడుగు గ్రామం నివాసిగా గుర్తించారు.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ నేరెళ్ల నరసింగం గౌడ్



**సిరిసిల్ల ఆగస్టు 14 :** నవభూమి బ్యూరో :తంగళ్ళపల్లి మండలం అంకుశాపూర్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్ గార్ల చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందినెలల నరసింగం గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది దీని ద్వారా అందరికీ నాణ్యమైన సన్నబియ్యం కూడా అందించడం జరుగుతుంది ప్రభుత్వ మాట ఇచ్చిన ప్రకారం ప్రతి సంక్షేమాన్ని అమలు చేసి తీరుతుందని తెలియజేస్తూ ప్రభుత్వ పెద్దలందరికీ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అంజయ్య ప్రధాన కార్యదర్శి కంకణాల లక్ష్మణ్ రాజేశం భైరి శ్రీనివాస్ రెడ్డి బాలసాని జీల శేఖర్ భానుచందర్ అంచ సాయి రెడ్డి కడుదూరి బాల్రెడ్డి ఎల్లారెడ్డి రాంప్రసాద్ సంజీవ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఎగువ మానేరు ప్రాజెక్ట్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



సిరిసిల్ల ఆగస్టు 14: నవభూమి బ్యూరో :లిప్రస్తుతం నీటి నిలువ, ఇన్ ఫ్లో తదితర అంశాలపై ఆరాలి భారీ వర్ష సూచన నేపథ్యంలో గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టులో నీటి నిలువ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత ఉందో? అని నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం రెండు టీఎంసీలని ప్రస్తుతం 1.3 టీఎంసి నీళ్లు ఉన్నాయని ఎగువ నుంచి 400 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ఇలాగే కొనసాగితే పది రోజుల్లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుందని వారు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 13 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందని, ఎడమ కాలువ కింద 700 ఎకరాలు, కుడికాలువ కింద 12 వేలకు పైన ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డ్యామ్ గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమయంతో అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే ఎక్కువైన నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని సూచించారు.ఇక్కడ జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈ ప్రశాంత్ కుమార్, నర్సింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల పాలకవర్గాల పదవి కాలం పొడిగింపు హర్షణీయం

### టీజీకాబ్ వైస్ ఛైర్మన్, డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 14 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని సహకార సంఘాలు, బ్యాంకుల పాలకవర్గాల పదవి కాలం పొడిగింపు పట్ల తెలంగాణ కోఆపరేటివ్ ఏపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. సహకార సంఘాలు, కో ఆపరేటివ్ బ్యాంకుల పదవి కాలం ఆరు నెలలు పెంచుతూ ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్యలు మాట్లాడుతూ సహకార సంఘాలు, కోఆపరేటివ్ బ్యాంకుల పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు వల్ల మరింత కాలం రైతులకు సేవ చేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వానికి విన్నవించిన వెంటనే స్పందించి పదవి కాలం పొడగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సహకార సంఘాల పదవీ కాలం పొడిగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలకు, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఎల్లారెడ్డిపేట



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు14 నవభూమి:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో రైతులకు యూరియా కొరతకు కారణం కేంద్ర ప్రభుత్వమేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ గురువారం అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా పంపక పోవడం వల్ల ఈ కొరత ఏర్పడిందన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవచూపి రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉండి కూడా లాభం లేదన్నారు ఆరోపణలు చేయడం ప్రమాణాలు చేస్తాననడం తప్ప కేంద్రమంత్రి బండి సంజయ్ చేయడం ఏ మాత్రం పనులు చేయడం లేదన్నారు నిజంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ఒక్కటి కూడా కేంద్ర మంత్రి బండి సంజయ్ మరో మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం నుండి నిధులు తేవడంలో విఫలమయ్యారని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ తో పాటు ప్రాంతీయ పార్టీలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని అన్నారు తెలంగాణకు రావలసిన మెట్రో రైలు కానీ విద్యాసంస్థలు కానీ త్రిబుల్ ఆర్ రోడ్డు కానీ మంజూరు చేయడం లేదని అన్నారు వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో కేంద్రానికి కడితే రాష్ట్రానికి పావలా కూడా ఇవ్వడం లేదన్నారు ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి నాయకులు చెన్నిబాబు సూడిది రాజేందర్ మండే శ్రీనివాస్ గంట బుచ్చగౌడ్ అంతర్పుల గోపాల్ రాములు నవాబ్ ఏలియాస్ తదితరులు ఉన్నారు

# ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరాలి

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పడమటి జగన్మోహన్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి: ఆగస్టు 14 (నవభూమి): 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంట తిరంగా జెండా ఎగరాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి కోరారు. పురపాలక కేంద్రంలో గురువారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి నేతాజీ విగ్రహం వరకు నిర్వహించిన తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై పార్టీ శ్రేణులతో కలిసి నగర పుర వీధుల గుండ జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు అనంతరం నేతాజీ చౌరస్తా వద్దకు చేరుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశ ఐక్యత దేశ సమగ్రత ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్క భారతీయుడు పాల్గొనాలని ఆయన అన్నారు. 79 స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని పహల్గామ్ దాడిలో మరణించిన 29 మంది భారత పౌరులకు నివాళులర్పిస్తూ.ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కి గుణపాఠం చెప్పిన జవానులకు కృతజ్ఞతలు తెలుపుతూ తిరంగా ర్యాలీ సందర్భంగా దేశ సమగ్రత భావాన్ని ఐక్యతతో చాటి విధంగా 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించుకుని ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరేసే విధంగా పౌరులు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, జిల్లా నాయకుడు పల్లె కాడి బసవయ్య, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోదాసు లింగస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి గోలన కొండ ప్రభాకర్, మండల కార్యదర్శి దోసపాటి అంజయ్య, నాయకులు సీత లక్ష్మయ్య, భగవాన్, బిక్షపతి, కృష్ణారెడ్డి, మధు, తదితరులుపాల్గొన్నారు.

# తక్షణ వైద్యసహాయమండించే విధంగా అవసర మందులుండాలి

### సన్న బియ్యం, ఇసుక, మట్టి అక్రమ రవాణా నిఘా పెట్టాలి:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 14:-** నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడితే వెంటనే చికిత్స అందించే విధంగా అవసర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు .గురువారం ఆమె నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేంద్రంలోని రిజిస్టర్లు, మందుల స్టాక్ తదితరాలను ఆమె పరిశీలించారు. అనంతరం పిహెచ్సి డాక్టర్ నాగేశ్వరరావుతో మాట్లాడుతూ నిరంతరం వర్షాలు కురుస్తున్నందున ఒక వేళ ప్రజలు పాము, తేలుకాటు వంటి వాటికి గురై ఆస్పత్రికి వచ్చిన వెంటనే చికిత్స అందించేందుకు ఆంటివీనం, ఇతర మందులు, ఇంజక్షన్లు అందుబాటును అడిగి తెలుసుకున్నారు. దామరచర్ల చుట్టుపక్కల లోతట్టు ప్రాంతమైనందున వర్షాల అనంతరం ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని, ఒకవేళ ఎవరైనా వ్యాధులతో పిహెచ్సి కి వస్తే తక్షణమే చికిత్స అందించే విధంగా అవసరమైన అన్ని మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలను ప్రతి గురువారం వైద్యాధికారి తప్పనిసరిగా సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా జిఈ, సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ వాడపల్లి చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ మీదుగా బియ్యం, ఇసుక ,యూరియా అక్రమంగా బయటకు వెళ్లకుండా గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్టుతో పాటు, అన్ని అంతరాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టులలో పటిష్ట నిఘా పెట్టాలని అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్ట్ ద్వారా ఇసుక అక్రమంగా వెళ్ళడానికి వీలులేదని, అలాగే సన్న బియ్యం అక్రమంగా రవాణా కాకూడదని, ఒకవేళ అనుమతి ఉన్న బియ్యం ఇతర ప్రాంతాలకు చెక్ పోస్టు మీదుగా వెళుతున్నప్పుడు అందుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించాలని, ఎక్కడినుండి తీసుకువెళ్తున్నారో బ్యాచులతో సహా తనిఖీ చేయాలని చెప్పారు. జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో యూరియా బయటకు వెళ్లకూడదని ఆదేశించారు. తరచు చెక్ పోస్టును ఆకస్మికంగా చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఇసుక, మట్టి, సన్న బియ్యం రవాణా పట్ల అప్రమత్తంగా ఉంటూ సరిహద్దులు దాటి అవతలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం కలెక్టర్ దామరచర్ల మండలం ఇరికిగూడెం వద్ద కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలించారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఇరికిగూడెం ఘాటు వద్ద చేపలు పట్టేందుకు మత్స్యకారులు లోపలికి వెళ్ళవద్దని చెప్పారు. ఘాట్ లోపలికి ఎవరు దిగకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. రానున్న రెండు మూడు రోజులు ఎవరు నీటిలోకి దిగకుండా అప్రమత్తం చేయాలన్నారు.కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, సహాయ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ జవహర్ లాల్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగేశ్వరరావు ఉన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీగా జగ్గాడి శ్రీధర్ రెడ్డి



**చిన్నంబావి ఆగస్టు 13 నవభూమి :** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారుర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జగ్గారి శ్రీధర్ రెడ్డిని నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీగా బిజెపి పార్టీ నియమించింది. ఈ సందర్భంగా జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీగా నాపై నమ్మకముతో, నాకు ఇచ్చిన పదవికి బిజెపి పార్టీకి, పార్టీ సిద్ధాంతాలకు లోబడి, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా, రాష్ట్ర నాయకులతో, జిల్లా నాయకులతో, మండలాల నాయకులతో అందరితో కలిసిమెలిసి పార్టీకి పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే నాకు నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీగా పదవీ బాధ్యతలు ఇచ్చేందుకు సహకరించిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు రామచంద్ర రావు కి, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు కి, కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు కి, మరియు రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు,వివిధ మండలాల నాయకులకు, పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎంపీడీవో ఏ జానయ్య



**పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 14( నవభూమి):** మండల పరిధిలోనిఅనంతారం నుండి అన్నారం వెళ్లే రోడ్డు మధ్యలో పొట్లపహాడ్ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు రోడ్డుకి ఇరువైపుల ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా కలగకుండా చుట్టుపక్క గ్రామస్తులు ప్రయాణానికి ఇబ్బంది లేకుండా మండల ఎంపీడీవో ఏ జానయ్య మరియు పొట్లపహాడ్ కార్యదర్శి రోడ్డుకు ఇరువైపులా తమ సిబ్బందితో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు ఏర్పాట్లు చేపిస్తున్నారు బస్సులు వెళ్లేటట్లు చుట్టుపక్కల గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండల అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలు నిర్భయంగ ప్రయాణం సాగించే విధంగా ఏర్పాట్లు చేస్తూ అక్కడ పర్యవేక్షిస్తున్నారు

అంతేకాకుండా మాచారం పల్లె ప్రకృతి వనాన్ని తనిఖీ చేసి మొక్కల ఎదుగుదలకు తగు జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు

మండల ఎస్సై కస్తాల గోపికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ ప్రభావం వల్ల వచ్చే వర్షాలకు భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్ళకుండా ఉండాలని వర్షా ప్రభావం వల్ల వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ది కాబట్టి ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పొంగిపోయే కాలువలలో ప్రయాణం చేయవద్దని, చెప్పారు చేస్తున్న ప్రజలు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు గ్రామాలలో పా తగోడలెమ్మటి కూర్చున్నచో అవి వర్షా ప్రభావానికి నాని కూలి పొయ్యి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది గనుక ప్రజల దూరంగా ఉండాలని ఏమైనా ఇబ్బందులు కలిగినట్లయితే 100 కాల్ చేయాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.

## ఆంగ్లకన్ క్లర్జ్ ఎపిస్కోపల్ ఆఫ్ డయాసిస్ ( ఏ. సి. ఇ) మీడియా, కమ్యూనికేషన్ మెంబర్ గా ఎన్నిక

### బిషప్ డా. దుర్గం ప్రభాకర్

### బేతెస్థ మినిస్ట్రీస్ సూర్యాపేట




**పెన్పహాడ్ ప్రతినిధి ఆగస్టు 14( నవ భూమి ):**ఆంధ్ర ప్రదేశ్ నెల్లూరు పట్టణ కేంద్రం అబైడింగ్ హెూప్ చర్చ్ నందు డిప్యూటీ మోడరేటర్ బిషప్ డా యం. టైటస్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 4 వ హౌస్ ఆఫ్ బిషప్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు భారత దేశ వ్యాప్తంగా అన్నీ రాష్ట్రాల నుండి 70 మంది బిషప్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిదిగా మోస్ట్ రెవరెండ్ డాక్టర్ సి. హెచ్. విజయ్ మోహన్ రావు ప్రిమెట్ ఆర్చ్ బిషప్ ( ఏ. సి. ఇ. డయాసిస్ ) హైదరాబాద్, బిషప్ సి. హెచ్. ప్రవీణ్ ఏ. సి. ఇ డయాసిస్ డైరెక్టర్ పాల్గొని,వరల్డ్ వైడ్ ఆంగ్లకన్ చర్చేస్ మీడియా, కమ్యూనికేషన్ మెంబర్ గా బిషప్ డా. దుర్గం ప్రభాకర్ ను నియమిస్తూ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించినదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిషప్ డా దాస్ ఎల్లం నిజామాబాద్,బిషప్ డా జాన్ కాంతారావు ఖమ్మం, బిషప్ డా ముల్లంగి జాకబ్ రాజు సూర్యాపేట, ఆర్చ్ బిషప్ దయానంద్ హైదరాబాద్, ఆర్చ్ బిషప్ సమర్పణ కుమార్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, రెవ. యం. రూబెన్, యస్. క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గుట్టనుండి బండరాళ్లను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు



**రామకృష్ణాపూర్-నవభూమి** :పట్టణ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామసమీపంలో గల గుట్టనుండి పెద్ద మొత్తంలో బండరాళ్లను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు ఒల్లెపు వెంకటేష్ బొక్కలగుట్ట నివాసి పోలీసులు పట్టుకున్నారు.సంబంధిత శాఖ వారి అనుమతులు లేకుండా తన ట్రాక్టర్ లో గుట్టనుండి బండ రాళ్ల ను నింపుకొని అక్రమంగా తరలిస్తున్నడంతో గురువారం పట్టణ ఎస్ఐ రాజశేఖర్ ఆ వ్యక్తిని ట్రాక్టర్ తో సహా మందమర్రి తహశీల్దార్ ఎదుట ప్రవేశపెట్టినట్లుగా తెలిపారు.ప్రకృతి విచ్ఛిన్నం అయ్యే పనులు ఎవరు చేసిన సహించేది లేదని, ఎవరైనా అలాంటి పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## కాలవలా తలపిస్తున్న అండర్ పాస్ రోడ్డు :ఇబ్బంది పడుతున్న ప్రజలు

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 14:-** మిర్యాలగూడ మండలం ఐలాపురం, కుంట కింది తండా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, వెళ్లే దారిలో రైల్వే ట్రాక్ అండర్ పాస్ లో నీరు మొత్తం చేరి కాల్వలను తలపించే విధంగా ఉందని మార్గం గుండా పోయే ప్రజానీకం కార్మికులు, రైతాంగం, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా వారి వాహనాలలో మొత్తం నీరు చేరి ఆర్థికపర నష్టాన్ని కూడా భరించాల్సిన పరిస్థితి ఉన్నదని, తక్షణమే రైల్వే, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పర్యటించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఐలాపురం, కుంట కింది తండాలో ఉన్నటువంటి రైతాంగం తెల్లారుజామున ఆకుకూరలు అమ్ముకోవడానికి మార్కెట్ వస్తుంటారని వారు అండర్ పాస్ నుంచి పోవాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆటోలు, బస్సులలో పోయే వాళ్లు ఇబ్బందులు పడుతున్నారని వారు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిల్లుట్ల సైదులు, పోలేపల్లి గోవిందరెడ్డి, నాగేశ్వరరావు, ఆశీర్వాదం, శ్రీనునాయక్ బాలాజీ, రఘు పాల్గొన్నారు .



## భారీ వర్షాలకు కూలిపోయిన మట్టిమిద్దె రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబం




**చిన్నంబావి ఆగస్టు 14 నవ భూమి :**చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారుర్ గ్రామంలో కటికే ఈశ్వర్ భాయి వెంకటరమణ కు సంబంధించిన 43 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత మట్టి మిద్దె అకాల వర్షాల కారణంగా కూలిపోవడం జరిగింది. గత 43 సంవత్సరాల క్రితం శ్రీశైలం ప్రాజెక్టు ముంపు కు ఇల్లు భూములు కోల్పోయి అరా కోరా పునరావాసం పొందిన కుటుంబలు కొత్త పెద్దమారూర్ గ్రామంలో నివాసం ఏర్పరుచుకున్న అప్పట్లో నిర్మించుకున్న మట్టి మిద్దెల్లోనే ఇవాల్టి వరకు జీవనం కొనసాగిస్తున్న బాధిత కుటుంబం, గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మట్టి మిద్దె పైకప్పు కూలిపోవడంతో భారీగా ఆస్తి నష్టం జరిగింది కానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. బాధిత కుటుంబం ప్రభుత్వ పరంగా తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగ మట్టి మీదకు ఉన్న కట్టే ట్రావులు కృంగిపోయాయి. ప్రమాదం సంభవిస్తుందనే భయంతో కుటుంబ సభ్యులు ముందస్తుగా రెండు రోజులపాటు తమ అన్న ఇంట్లోనే ఆశ్రయము పొందారు. నిన్న ఉదయం ఆ ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఈ ఘటనలో సుమారు విలువైన గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు మట్టిలో కూరుకుపోయాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానికులు మాట్లాడుతూ ఈ దుర్ఘటనతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాన్ని అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా అధికారులు సాయపడాలని గ్రామ ప్రజలు, బాదిత కుటుంబం కోరుతున్నారు.

## రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఇసుక డంపులు.

**- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**



**టేకుమట్ల/మహాముత్తారం ఆగస్టు14 నవభూమి:** రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఇసుకను అక్రమార్కులు డంపు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గరిమిళ్లపెల్లి, రామకిష్టాపూర్ గ్రామాల్లో కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఇసుకను ఇందిరమ్మ ఇండ్లు పేరుతో గ్రామాల్లో డంపులు ఏర్పాటు చేసి, పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, ఈ తతంగం అంతా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని అన్నారు. టేకుమట్ల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం టేకుమట్ల మండలకేంద్రంలోని చలివాగు నుండి ఇసుక తరలించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా వాటిని పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు ఇష్టారీతినా వ్యవహారిస్తూ, అక్రమార్కులకు సహకరించే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఇటీవల గరిమిళ్లపెల్లి, రామకిష్టాపూర్ గ్రామాల్లోని ఇసుక డంపులు అందుకు నిదర్శనం అని అన్నారు. ఈ దందా ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటిపోయి భవిష్యత్తులో సాగు, తాగు నీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి, ఈ ప్రాంత సహజ వనరులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


## పిఎసిఎస్ కమిటీ విధులు పొడిగింపు



**మహాముత్తారం ఆగస్టు14 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బాధ్యతలను 6 నెలలు పొడిగించినట్లు మహాముత్తారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మార్క శ్రీధర్ తెలిపారు. పిఎసిఎస్, డిసిసిబి, మరియు టిజిసిఏబి సంస్థల వ్యవహారాలను నిర్వహించేందుకు ప్రస్తుత ఎన్నికైన సభ్యులను జీవో నెంబర్ 74, టిసిఎస్ చట్టం 1964 సెక్షన్ 32 (7)(ఎ) ప్రకారం పర్సన్ ఇన్చార్జిలుగా 6 నెలల పాటు లేదా ప్రభుత్వం తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సీఈవో శ్రీధర్ తెలిపారు..

## ప్రపంచంలోనే అతి చిన్న పెన్సిల్ గ్రాఫైట్

### చాక్ పీస్ పై భారత జాతీయ జెండా


**కాటారం,ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కేంద్రంలో గల గిరిజన గురుకుల బాలుర కళాశాల సూక్ష్మ కళాకారుడు, ప్రభుత్వ చిత్రకళా ఉపాధ్యాయుడు అడేపు రజినీకాంత్ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్ పై 4 మిల్లీ మీటర్ల ఎత్తు 2 మిల్లీ మీటర్ల వెడల్పు ఉన్న భారత జాతీయ జెండాను సుమారు గంట పాటు శ్రమించి తయారు చేశారు.అదేవిధంగ చాక్ పీస్ పై కూడా 7 మిల్లీమీటర్ల ఎత్తు 5 మిల్లీ మీటర్ల వెడల్పు ఉన్నటువంటి భారతీయ జాతీయ జెండాను సుమారు గంట పది నిమిషాల పాటు చెక్కి త్రివర్ణ రంగులు అద్దారు.చాక్ పీసులపై హ్యాపీ ఇండిపెండెన్స్ డే ఆంగ్ల అక్షరాలను 6 మిల్లీమీటర్ల ఎత్తు 5 మిల్లీమీటర్ల వెడల్పుతో సుమారు 45 నిమిషాల పాటు స్తంభించి గుండు పిన్ను సహాయంతో చెక్కి భారత ప్రజలకు తన సూక్ష్మ కళ ద్వారా 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు




తెలియజేశాడు.రజనీకాంత్ ఇంతకుముందు చాక్ పీస్ పై భారత జాతీయ గీతం జనగణమన 278 అక్షరాలను,జాతీయ గేయం,వందేమాతరం 284 ఆంగ్ల అక్షరాలను చాక్ పీస్ మరియు బియ్యపు గింజల పై రాశారు. అదేవిధంగా 1.5 సెంటీమీటర్ ఎత్తు ఉన్న చాక్ పీసుల పై 78 భారత జాతీయ జెండాలను తయారు చేశాడు.అదే విధంగా ఒకే చాక్ పీసు పై రెండు మిల్లీమీటర్ల ఎత్తులో 78 త్రివర్ణ పథకాలను చెక్కారు.ఇతని ప్రతిభ చూసి గూగుల్ వారు గూగుల్ వికీపీడియాలో రజనీకాంత్ పూర్తి సమాచారం పొందుపరిచారు.ఈ పెన్సిల్ గ్రాఫైట్ జాతీయ జెండాను ప్రపంచంలోని వివిధ బుక్ ఆఫ్ రికార్డులకు ప్రతిపాదనలు పంపినట్లు రజనీకాంత్ ఒక ప్రకటనలో తెలియజేసారు.


## పురాతన దేవాలయానికి విద్యుత్ దీపాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు




**పాలకుర్తి నవభూమి ఆగస్టు 14:**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి సహకారంతోపాలకుర్తి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు లోనే శ్రీనివాస్ స్వంత ఖర్చులతోజనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో అతి పురాతనమైన పోచమ్మ తల్లి దేవాలయానికి బోనాలకు పండుగకు విచ్చేసే భక్తులకు అంతరాయం కలగకుండా గ్రామ కార్యదర్శి కట్ల రాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృషమూర్తి ఆధ్వర్యంలో,,,పాలకుర్తి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు లోనే శ్రీనివాస్ స్వంత ఖర్చులతోగ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దల సహకారంతో పోచమ్మ గుడి వద్దా దేవాలయం చుట్టూ డోజర్ తో క్లీన్ చేయించి,స్తంభాలు వేయించి,విద్యుత్ వెలుగులతో ముస్తాబు చేయించారు. బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత:పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి ఆదేశాల మేరకుశాతపురం గ్రామ పంచాయతీ శివకేసరిపురంలో లకావత్ దేశ్య ఇటీవలె ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందగా,బాధిత కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణ మూర్తి,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు లోనే శ్రీనివాస్ లు 60 వేయిల రూపాయలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లోనే శ్రీనివాస్,ఏలూరి యాకన్న,మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్, తాజా మాజీ ఉప సర్పంచ్ మారుజోడు సంతోష్,గన్నా శ్రీనివాస్, ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది చిన్న యాకన్నా, బొట్టు శ్రీధర్,రాగుల రామ రామచంద్రు, గాదరి వెంకటేష్, బి.నాగయ్య, పి.రాజు, బి బాలరాజు, పి. ఉపేందర్ రాగుల భాస్కర్, సానిక పరుశరాములు, ఐ. రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- సెలవుల్లో ఉన్న అధికారులు సిబ్బంది వెనక్కు
- భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష
- ంవెన్యూవిపత్తులనిర్వహణాశాఖ మంత్రి, వీడియో కాన్ఫరెన్స్
- రాష్ట్రరెవెన్యూవిపత్తులనిర్వహణ,గృహనిర్మాణసమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి

**జనగామ నవభూమి ప్రతినిధి: ఆగస్టు(14)**బీరాష్ట్ర వ్యాప్తంగా మరో రెండుమూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ,ఆస్థినష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్రరెవెన్యూ,విపత్తులనిర్వ హణగృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలోకురుస్తున్నభారీవర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయంనుంచిజిల్లాకలెక్టర్లు ఎస్పీలతోమంత్రి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవీసీలో జనగామ వీసీ హాల్లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువగా మరికొన్ని ప్రాంతాల్లో తక్కువగా వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగినజాగ్రత్తలుతీసుకోవాలన్నా రుగడచిన24గంటల్లో10సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లనుమంత్రి అడిగి తెలుసుకున్నారు.రాబోయే24గంటల్లో రెడ్ అలెర్ట్గా ఉన్నమెదక్,సంగారెడ్డి,వికారాబాద్ జిల్లాలలోతీసుకోవలసినచర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు పర్యవేక్షించడానికి గాను ఉమ్మడిపదిజిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగాఉండాలనికలెక్టర్లను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పుప్రాంతాలలో చేపట్ట వలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీచేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్లోని మున్సిపల్, మెట్రోవాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకుఎలాంటిఇబ్బందులు లేకుండాచూడాలనిఆదేశించారు. రైల్వే లైన్లు,లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్వేలు,లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు.అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసంఅక్కడున్న వారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిఇవ్వాలని కలెక్టర్లకు సూచించారుట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగాహైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈవీసీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఆర్డీవోలు,కలెక్టరెట్ ఏవో శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులుపాల్గొన్నారుజి

## 16న మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ మీడియేటర్ల సమావేశం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 14:-** మిర్యాలగూడ నియోజకవర్గం రియల్ ఎస్టేట్ మీడియేటర్ల సమస్యలు కమిటీ బలోపేతంకై ఈ నెల 16 ఉదయం బాదలాపురం బంధం వివిఆర్ ఫంక్షన్ హాల్ విస్తృత జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. వెంకన్న తెలిపారు. నియోజకవర్గంలోని రియల్ ఎస్టేట్ మీడియేటర్ ప్రమోటర్స్ సకాలంలో హాజరు కావాలని ప్రధాన కార్యదర్శి కాసుల సత్యం, ఎండి సాజిద్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవినాయక్, చిలుమల లక్ష్మీనరసింహ, దైద పద్మారెడ్డి, బూర సైదులు, కోమలహరి, ఇస్మాయిల్, మన్సూర్, ఖాదర్, చేతక్ బాబా, ఎండి.మోయిజ్, చల్ల శ్రీను, సాంబయ్య, చంద్రచారి, ఎస్కే.మల్సూర్అలీ, జలంధర్ రెడ్డి, శంబయ్య, రాము, శోభన్, దేవులపల్లి శ్రీను, చల్ల శ్రీను, నరసింహ, ఎస్కె హుస్సేన్, ఎండి రియాజ్, అస్మత్ అలీ, హతిరం పాల్గొన్నారు

## బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శిగా శివనాత్రి వేణు



**భూపాలపల్లి,ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ పార్టీ కార్యదర్శిగా గొర్లవీడు గ్రామానికి చెందిన శివనాత్రి వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.ఈ సందర్భంగా శివనాత్రి వేణు జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎదునూతల నిషిదర్ రెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి,కన్నం యుగదీశ్వర్,వెన్నంపల్లి పాపయ్య,రాజమొగిల లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. నాపై నమ్మకంతో నన్ను జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని తెలిపాడు.వేణు విద్యార్థి దశ నుండే పలు సంఘాల పదవులలో కొనసాగుతున్నానని పేర్కొన్నాడు.అఖిల భారత విద్యార్థి పరిషత్ లో, ఆర్ఎస్ఎస్ లో,భారతీయ జనతా యువ మోర్చ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, భూపాలపల్లి మండల బీజేపీ పార్టీ అధికార ప్రతినిధిగా,బీజేపీ పార్టీ నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా,బీజేపీ పార్టీ మజ్దూర్ సెల్ జిల్లా అధ్యక్షునిగా కూడా బాధ్యతలు నెరవేర్చడం జరిగిందని తెలిపాడు.

## భాజపా ఆధ్వర్యంలో తీరంగా ర్యాలీ బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 14:**:జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ గురువారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ మాట్లాడుతూ...ప్రతి ఒక్క భారతీయులు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి, , ప్రోగామ్ జిల్లా కో కన్వీనర్ దుంపల సంపత్,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిండ్ల వెంకన్న,గిరిజన మోర్చ మండల్ అధ్యక్షులు లకావత్ రవి,మచ్చ సునీల్, అశోక్,సతీష్,ఉపేంద్ర చారీ,గణేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణిడి కరుణ కోసం ప్రత్యేక పూజలు



**కాటారం,ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినపల్లి గ్రామ పంచాయతీ లోని దంతలపల్లి గ్రామస్థులు మంగళవారం రోజున వర్షాలు కురియడం లేదని,వర్షాల కోసం అన్నదాత లు ఎదురు చూస్తున్నారని తొలకరి పలకరించినా తరువాత వర్షాలు ముఖం చాటేశాయని దుక్కులు దున్నీ సిద్ధంగా ఉన్నవి కానీ వర్షం చుక్క లేక పోవడంతో దీంతో రైతులు వరుణుడి కరుణ కోసం హనుమాన్ దేవాలయంలో హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామికి అభిషేకాలు,చందన అభిషేకం,అర్చనలు చేస్తూ స్వామి వారిని వివిధ రకాల పూలతో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఏకాహం 24 గంటల భజన సంకీర్తనలతో స్వామి వారిని వేడుకున్నారు.వర్షాలు సమృద్ధి గా పడాలని పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు. అందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆ ఆంజనేయ స్వామిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భజన భక్తులు,గ్రామ ప్రజలు,హనుమాన్ భక్తులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## బోనాల జాతరలో పాల్గొని బోనమెత్తిన ఝూన్సిరెడ్డి

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 13:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బోనాల పండుగ ఉత్సవాలు భక్తి, ఆనందాల మధ్య ఘనంగా నిర్వహించగా,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న ఝూన్సీరెడ్డి కి డోలు చప్పుళ్లు, కేరింతలతో ఘన స్వాగతించి,సంప్రదాయ వాద్యాల మధ్య, పూలదండలతో అలంకరించి ఆమెను ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు.అనంతరం ఝూన్సి రాజేందర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఝూన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక. ఈ పండుగలో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషం అని తెలిపారు.కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవభూమి

www.navabhoomi.in

8 | హైదరాబాద్
శుక్రవారం
15 । ఆగస్టు,2025


# వాయుగుండంతో వణుకుతున్న కోదాడ



**కోదాడ, నవభూమి ఆగస్టు 14 :** బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కోదాడ నియోజకవర్గంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా కోదాడ పట్టణంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాల్లోని వాగులు పొంగిపొర్లుతుండగా ఇప్పటికే వేసిన నార్లు నీట మునిగాయి. జిల్లా అధికారులు సూర్యాపేట, నల్లగొండ జిల్లాలను రెడ్ అలర్ట్ గా ప్రకటించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్పితే ప్రయాణాలు చేయవద్దని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి సూచించారు. ఇక కోదాడ పట్టణంలో కురిసిన కుంభవృష్టికి లోతట్టు ప్రాంతాలలో ఉన్న శిరిడి సాయినగర్, తులసి టౌన్‌షిప్ వంటి పలు కాలనీలు జలమయమయ్యాయి.ఇక తమ్మర బండపాలెం వాగు బ్రిడ్జికి సమాంతరంగా పొంగిపొర్లుతుంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. మున్సిపల్ అధికారులు బుధవారం రాత్రి అప్రమత్తమై శిరిడి సాయినగర్, తులసి టౌన్‌షిప్‌లోని పలువురిని ప్రొక్లైన్లతో మైదాన ప్రాంతానికి తరలించారు. పునరావాసం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను ఇళ్లకు పంపించారు. కోదాడ పెద్ద చెరువు పొంగుతుండడంతో అనంతగిరి కోదాడ రహదారిలో వరద ఉధృతికి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.హుజూర్‌నగర్ వెళ్లే రహదారిలో బ్రిడ్జి పొంగిపొర్లుతుండడంతో శ్రీమన్నారాయణ కాలనీవాసులు తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో అంతరంగా వాగు పొంగిపొర్లుతూ ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కోదాడ డివిజన్‌లో ఎడతెరిపిలేని వర్షంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, అధికారులను అప్రమత్తం చేసినట్లు ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు.

## భారీ వర్షానికి రాయినిపాలెంలో కూలిన ఇల్లు



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 14:–** మిర్యాలగూడ డివిజన్ లో గత రెండు రోజులుగా ఎడతేరపి లేకుండా వర్షాలు పడుతుండటంతో వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అధికారులు అప్రమతంగా ఉండటంతో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగలేదు. మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామపంచాయతీలో కున్రెడ్డి రవీంద్ర రెడ్డి ఇల్లు ఒకటి కూలిపోయినది. సంఘటన స్థలానికి ఆర్ఐ కృష్ణయ్య వెళ్లి పంచానామా నిర్వహించారు. తక్షణ సహాయానికి ఉన్నత అధికారులకు నివేదించారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హర్ ఘర్ తిరంగా యాత్ర



**నేరేడుచర్ల ఆగస్టు14 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హర్ ఘర్ తిరంగా యాత్ర పిలుపు పట్ల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్ల శ్రీలతరెడ్డి ఆదేశాల మేరకు ప్రజలలో జాగ్రుతి కల్పించేటందుకు నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. నేరేడుచర్ల పట్టణ ప్రధాన కూడలి నుండి పురవీధులలో జాతీయ పతాకాలు చేతపట్టి దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశ ఐక్యతను జాతీయతను గౌరవాన్ని కాపాడాలని, విదేశీ వస్తువులను బహిష్కరించి, స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ తిరంగా ర్యాలీలో పాల్గొన్న వారిలో విద్యార్థులు మరియు రమావత నర్రి నాయక్, బాల వెంకటేశ్వర్లు ,సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, తాళ్లూరి రమేష్ నాయుడు ,తాళ్ల నరేందర్ రెడ్డి , ఏమిరెడ్డి శంకర్ రెడ్డి ,కాలం నాగయ్య, ఉరిమల్ల రామ్మూర్తి , జూలురి అశోక్ , అంబటి నాగేశ్వరరావు, కొత్త లక్ష్మణ్, గరిణె సతీష్, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, భరత్ గౌడ్,దేవిరెడ్డి నాగిరెడ్డి , అనిల్ గుప్తా, ఉపేంద్రచారి , నరసింహారావు, శ్రీనివాసచారి, రాము , లక్ష్మణ్, విమల, కృష్ణవేణి, అరుణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ముత్యాలమ్మ పండగ బోనమెత్తిన మహిళలు



**నేరేడుచర్ల ఆగస్టు14 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల శ్రావణమాసంలో గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ పండగను గురువారం నేరేడుచర్ల మండలంలోని గంటవారిగూడెం గ్రామంలో ప్రజలంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామంలోని ముత్యాలమ్మ.వద్దకు మహిళలు బోనాలు ఎత్తుకు వెళ్లగా గ్రామస్తులు గొర్రెపోతులను అమ్మవారికి సమర్పించారు. అలాగే నైవేద్యంతో పాటు పట్టువస్త్రాలను సమర్పించి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బండ్ల శ్రీనివాస్ రావుల సత్యం ఆకుల జగతయ్య రావుల రాజు బొమ్మిశెట్టి నాగరాజు నర్సింగోజు మదనచారి బొమ్మిశెట్టి రామకృష్ణ ఎల్లావుల పుల్లయ్య యువకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనం కంప్యూటర్స్ 34 లక్షలు సంబంధించిన పనులను శంకుస్థాపన



నేరేడుచర్ల ఆగస్టు14 నవభూమి ప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల సోమవారం గ్రామంలో గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో సోమవారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంజూరైన గ్రంథాలయ భవనం కంప్యూటర్స్ 34 లక్షలు సంబంధించిన పనులను శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది మరియు అంగన్వాడీ భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. 46 లక్షల రూపాయల పనులకు ఈరోజు మాజీ మున్సిపల్ చైర్మన్ చైర్మన్ ప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి గారితో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి గారు శంకుస్థాపన చేయడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రహీముద్దీన్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అజయ్ సీనియర్ నాయకులు కృష్ణ రావు గారు బుజ్జి గారు దోరేపల్లి రవి గోపి అజయ్ అచ్చయ్య అజిత్ మాలోతు నాగు నాయక్ కర్ణాకర్ వెంకన్న మండల మరియు సోమవారం గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# యూరియా సరఫరా చేయకపోవడం దారుణం





నేరేడుచర్ల ఆగస్టు14 నవభూమి ప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల రాష్ట్ర రైతానికి సరఫరా చేసే యూరియా పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ తెలంగాణ రైతాంగం జీవితాలతో చెలగాటమాడుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యుల సమావేశానికి హాజరైన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రానికి ఈ ఖరీఫ్ సీజన్లో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా అందుకు తగ్గట్టు కాకుండా తక్కువ సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఇబ్బందులు పాలు చేస్తోందని, ఇప్పటికీ వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం చేయాల్సిన అన్ని రకాల ప్రయత్నాలు చేసి చివరకు రైతాంగం చేతిలో చావు దెబ్బ తిని భారత దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి వారు తెచ్చిన నల్ల చట్టాలను ఉపసంహరించుకున్న సంగతి దేశ ప్రజలు,దేశ రైతాంగం ఇంకా మరచి పోలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తెలంగాణకి ఇవ్వాల్సిన యూరియాను తక్షణమే సరఫరా చేయాలని అందుకు తెలంగాణలో చెందిన ఎంపీలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దగ్గరకు వెళ్లి రాష్ట్ర రైతాంగ పరిస్థితి వివరించి మనకు ఇవ్వాల్సిన యూరియాను సాధించే దిశగా ముందుకు వెళ్లాలని లేకపోతే తెలంగాణ ప్రజలు తెలంగాణ రైతాంగం బిజెపి పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు.

ఆయన వెంట రైతు నాయకులు ఊదర వెంకన్న కొమ్మరాజు వెంకట్ పరికే భరత్ చింతకుంట్ల సైదులు ఎస్ కే సయ్యద్ కటిక అల్లాచారి కుమ్మరి కుంట వెంకటేశ్వర్లు దస్తగిరి గురుస్వామి ఉన్నారు

# ఓక్రిడ్జ్ స్కూల్‌పై జీహెచ్‌ఎంసీ కొరడా..

- రోడ్డుపై పాఠశాల బస్సుల అక్రమ పార్కింగ్
- ఖాజాగూడలో అర కిలో మీటర్ ట్రాఫిక్ జామ్
- నోటీసు జారీ చేసిన శేరిలింగంపల్లి సర్కిల్



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 14:** ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ పై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొరఢా ఝళిపించింది. ప్రధాన రహదారిపై పాఠశాల బస్సులు అక్రమంగా పార్కింగ్ చేసినందుకు శ్రీముఖం పంపించింది. మూడు రోజుల్లో వివరణ ఇవ్వకుంటే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వివరాలలోకి వెళితే... ఔటర్ రింగ్ రోడ్డు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థలకు నిలయమైన ఐటీ జోన్ కు వెళ్లే ప్రధాన రహదారిలో ఖాజాగూడ వద్ద ఓ క్రేజీ ఇంటర్నేషనల్ స్కూల్ ఉంది. ఆ పాఠశాలకు సంబంధించిన బస్సులు వాహనాలు విద్యార్థుల కోసం వచ్చి వెళ్లే కార్లను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఈ అక్రమ పార్కింగ్ వల్ల అర కిలోమీటర్ మేర అటు ఇటు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు సైతం రద్దీని నివారించలేక నానా తంటాలు పడుతున్నారు. పోకిరి ఓం క్రెడిట్ స్కూల్ అక్రమ పార్కింగ్ వ్యవహారంపై జిహెచ్ఎంసికి భారీ సంఖ్యలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి.దీనిపై స్పందించిన జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్-20 డిప్యూటీ కమీషనర్ డి.శశిరేఖ గురువారం పాఠశాల యాజమాన్యానికి నోటీసు జారీ చేసింది. హెచ్ఎంసి చట్టం-1955, టిజి-బిపాస్ చట్టం-2020 ప్రకారం నోటీసు జారీ చేశారు. ప్రజలకు సంబంధించిన ఆస్తులను ఆక్రమించడం, రోడ్లపై అక్రమంగా వాహనాలను నిలపడం, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలిగించడం లాంటి చర్యలు జిహెచ్ఎంసి యాక్ట్ 1955 నిబంధనలు, సెక్షన్ 405, టీజీ-బిపాస్ యాక్ట్ 2020 ప్రకారం ఉల్లంఘనలకు పాల్పడినట్టుగా పేర్కొన్నారు.

పాఠశాల యాజమాన్యం వెంటనే వాహనాలను రహదారిపై నుంచి తొలగించి, ఇకపై రహదారులను పార్కింగ్ కోసం వాడకూడదని ఆదేశించారు. ఈ నోటీసు అందుకున్న మూడు రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని హెచ్చరించారు. వీటిని పాటించకపోతే వాహనాలను పక్కకు తొలగించడం, సీజ్ చేయడం, జరిమానాలు వేయడం, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని షోకాజ్ నోటీసులో స్పష్టం చేశారు.

# దేశంలో ఏ రాష్ట్రంలోను యూరియా కొరత లేదు అనడం రామచంద్రరావు సమాచారలోపానికి నిదర్శనం

## ■ మంత్రి తుమ్మల

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14 :** – రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం లేదు – మంత్రి తుమ్మల

– రాష్ట్రానికి కేటాయించిన యూరియాను కేటాయింపుల ప్రకారం కేంద్రం సరఫరా చేయలేదు – మంత్రి తుమ్మల

– యూరియా కొరత మన రాష్ట్రంలోనే కాదు.. మన పక్క రాష్ట్రాల్లోను ఉంది – మంత్రి తుమ్మల

– పూర్తి వివరాలు మీకు లేఖ ద్వారా అందచేస్తున్నాను – మంత్రి తుమ్మల

– రామచంద్రరావు కేంద్రం ఇచ్చినట్టు మీ దగ్గర వివరాలు ఉంటే చెప్పండి – మంత్రి తుమ్మల – మీది రైతు మిత్ర ప్రభుత్వం కాదు, రైతు శత్రు ప్రభుత్వం

– మంత్రి తుమ్మల స్వయంగా కేంద్రమంత్రి నడ్డా ని రెండు సార్లు కలిసాను

దేశంలో ఏ రాష్ట్రంలోను యూరియా కొరత లేదని, రాష్ట్ర ప్రభుత్వమే కృత్రిమ కొరత సృష్టిస్తోందని రామచంద్రరావు చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం ఎంత యూరియా కేటాయించింది, ఎంత సరఫరా చేసింది అనే వాస్తవాలను ముందుగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. కేవలం తెలంగాణలోనే కాదు, పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కూడా యూరియా కొరత ఉందని తెలిపారు. రైతు మిత్ర ప్రభుత్వం కాదని, రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. కేంద్రం రాష్ట్ర అవసరాలకు మించి యూరియా ఇచ్చిందని, కానీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు పంపిణీ చేయలేకపోయిందని విమర్శించడం శోచనీయమని, అర్ధరహితమని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఇలాంటి ఆరోపణలు తెలంగాణ బీజేపీ పార్టీకి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని శంకింప చేస్తున్నాయని అన్నారు. ముందుగా అన్ని వివరాలు తెలుసుకొని సీబీఐ ఎంక్వైరీల వంటి ప్రగల్భాలు పలకాలని ఆయన హితవు పలికారు. మళ్లీ మీ అవగాహనా కోసం, భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడేముందు తెలుసుకొని మాట్లాడుతారని ఆశిస్తున్నాను మరోసారి పూర్తి వివరాల మరోసారి ఇస్తున్నాను.

ఎప్రిల్ నెలవరకు ఉన్న రాష్ట్రంలో ఉన్న నిల్వలు - 1.92

ఎప్రిల్ నెలలో కేటాయించింది 1.70 , సరఫరా చేసింది 1.21

మే నెలలో కేటాయించింది 1.60 , సరఫరా చేసింది 0.88

జూన్ నెలలో కేటాయించింది 1.70 , సరఫరా చేసింది 0.98

జులై నెలలో కేటాయించింది 1.60 , సరఫరా చేసింది 1.43

ఆగస్టు నెలలో కేటాయించింది 1.70 సరఫరా చేసింది 0.62

ఎప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు కేంద్రం రాష్ట్రానికి కేటాయించింది 8.30 అయితే సరఫరా చేసింది కేవలం 5.12 మాత్రమే. అంటే ఆగస్టు నెల వరకు మన రాష్ట్రానికి రావాల్సిన యూరియా కంటే 3.20 యూరియా తక్కువగా సరఫరా చేసింది కేంద్ర ప్రభుత్వం. ఇంతకుముందు ఉన్న నిల్వలు కలుపుంటే మొత్తం 7.04 యూరియా రైతులకు అందుబాటులో ఉంచి, జిల్లాల వారిగా కేటాయింపులు చేశాము. ఇందులో ఇప్పటివరకు రైతులు 6.52 యూరియాను కొనుగోలు చేయగా, ప్రస్తుతం 0.76 యూరియా అందుబాటులో ఉంది. ఇవి యూరియాకు సంబంధించిన అసలైన వివరాలు. మీ దగ్గర ఏమైనా వివరాలు ఉంటే ఇవ్వండి. అంతేకాని నరం లేని నాలుకతో ఏదో నోటికొచ్చింది మాట్లడకండి అని మంత్రి తుమ్మల దుయ్యబట్టారు. కేంద్రం ఇచ్చిన యూరియాను జిల్లాల వారిగా కేటాయించుకుంటూ, అప్పటికే రాష్ట్రం వద్ద నిల్వ ఉన్న యూరియాను వాడుకుంటూ ఇప్పటివరకు సర్దుబాటు చేయడం జరిగింది. ఇదేదో మా ప్రభుత్వం కావాలని కృత్రిమ కొరత సృష్టించడం కాదు. కేంద్రం కొన్ని రాష్ట్రాల పట్ల సవతి ప్రేమను చూపిస్తూ, కావాలని కేంద్రం సృష్టిస్తున్న కొరత అని అన్నారు. కాకుంటే పెట్టుకున్న బాధలేదు కానీ, కేంద్ర మంత్రిత్వ శాఖా స్వయంగా నిర్వహిస్తున్న పోర్టల్ లో ఏ రాష్ట్రానికి ఎన్ని ఎరువులు ఎన్ని వచ్చాయో డీలర్ తో సహా, కంపెనీతో సహా వివరాలు ఉంటాయన్న విషయం కూడా తెలియకుండా సిబిఐ తో ఎంక్వయిరీ అని మాట్లాడటం వారికి ఉన్న అజ్ఞానం బయట పెట్టుకోవడమే. ఇప్పటికే లెక్కలతో సహా ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి, సహాయ మంత్రి బండి సంజయ్‌కి తెలిపనా, అదేవిధంగా మా అధికారులు కేంద్ర అధికారులను కలిసినా, నేను, రాష్ట్ర ముఖ్యమంత్రి పలుమార్లు కేంద్ర ఎరువుల రసాయన మంత్రి జెపి.నడ్డా కి అభ్యర్థించినా, కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల కర్కశ మనస్థత్వంతో ప్రవర్తిస్తుందని అన్నారు. ఇప్పటికైనా సీబీఐ ఎంక్వైరీలు లాంటి ప్రగల్భాలు పలకడం మానుకొని, రాష్ట్ర రైతుల ప్రయోజనార్థం రాష్ట్రానికి రావాల్సిన యూరియాను త్వరగా తెప్పించాలని కోరుతున్నానని అన్నారు

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కవిత శుక్రవారం కలువనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్‌కు కవిత చేరుకోనున్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం కవిత చిన్న కుమారుడు ఆర్య అమెరికాకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ దంపతుల ఆశీర్వాదం కోసం ఫాంహౌస్‌కు కవిత కుటుంబ సభ్యులు వెళ్లనున్నారు. అయితే.. కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ లీక్ తర్వాత కవితను కేసీఆర్, కేటీఆర్‌లు దూరం పెట్టారన్న సంగతి తెలిసిందే. ఆ తరువాత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ సమయంలో ఫాంహౌస్‌కు కవిత వెళ్లింది. అనంతరం వారితో ఎలాంటి సంప్రదింపులు జరగపలేదు. అదే సమయంలో జాగృతి యాక్టివిటీ స్పీడ్ పెంచింది కవిత. ఈ నేపథ్యంలో కేసీఆర్‌తో కవిత కుటుంబ సభ్యుల భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కేపీహెచ్‌బీ పోలీసుల సమీక్ష



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** వినాయక చవితి వేడుకలు సజావుగా, శాంతియుతంగా సాగేందుకు కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సెక్టర్ ఎస్ఐలతో కలిసి బుధవారం జరిగిన ఈ సమావేశంలో సుమారు 200 మంది కాలనీవాసులు, గణేష్ ఉత్సవ సమితుల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ నిబంధనలు, భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని సూచించారు. విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందుగా పోలీసు అనుమతి తీసుకోవడం, మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వడం, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం కలిగించే పదార్థాలను ఉపయోగించకుండా చూడాలని తెలిపారు. నిమజ్జన శోభాయాత్రలో మ్యూజిక్ సిస్టమ్స్ వినియోగం, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల క్రమపద్ధతి, నిబంధనల ప్రకారం సమయానికి నిమజ్జనం జరగాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజలు తమ సూచనలు, అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు, నిమజ్జన మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సదుపాయాలపై పోలీసులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వినాయక చవితి సమయంలో శాంతి భద్రతా సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలంటూ రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## సహకార సంఘాల పాలకవర్గాల పదవి కాలం పొడిగింపు హర్షణీయం

### టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 14 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని సహకార సంఘాలు, బ్యాంకుల పాలకవర్గాల పదవి కాలం పొడిగింపు పట్ల తెలంగాణ కోఆపరేటివ్ ఏపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. సహకార సంఘాలు, కో ఆపరేటివ్ బ్యాంకుల పదవి కాలం ఆరు నెలలు పెంచుతూ ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్యలు మాట్లాడుతూ సహకార సంఘాలు, కోఆపరేటివ్ బ్యాంకుల పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు వల్ల మరింత కాలం రైతులకు సేవ చేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వానికి విన్నవించిన వెంటనే స్పందించి పదవి కాలం పొడగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సహకార సంఘాల పదవీ కాలం పొడిగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలకు, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ కవి అందెశ్రీ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖ కవి అందెశ్రీ

## కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ గురువారం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ యాదవ్, పోలీస్ సిబ్బంది, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి మాత్రమే కాకుండా, ప్రతి కార్యాలయంలోనూ జాతీయ జెండాను ఎగురవేయాలని కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగగాథలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, బ్రిటిష్ బానిసత్వం నుండి స్వేచ్ఛ వాయువుల వరకు సాగిన పోరాట చరిత్రను గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన 'హర్ ఘర్ తిరంగ్' కార్యక్రమం జాతీయ ఐక్యతకు దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, సందీప్, నాయకులు విశాల్, జయరాం, పవన్, రంజిత్, మహిళా కానిస్టేబుల్ సంగీత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్‌గా చల్లా ప్రభాకర్

**కాప్రా, ఆగస్టు14,(నవభూమి న్యూస్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్‌గా చల్లా ప్రభాకర్ ను నియమించారు. గురువారం హబ్సిగూడ సుప్రభాత్ హోటల్‌లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ స్థాయి గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో పార్లమెంట్ ఇన్చార్జి నాయని బుచ్చిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా ప్రభాకర్ మాట్లాడుతూ. మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా పనిచేసి హిందుత్వ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని తెలియజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు బాధ్యత రావడానికి సహకరించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్, కార్యదర్శి రమేష్ బాబు, ఓ బి సి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కేంద్ర కమిటీ సభ్యులు రేవల్లి రాజులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఉడుత నవీన్, ఫణిందర్, గౌనె శ్రీకాంత్, రవీందర్ గౌడ్, రూత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## భరత్‌నగర్‌లో జాతీయ పతాకావిష్కరణ

### విజయవంతం చేయాలనిడాక్టర్ పి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు వాకింగ్ గ్రౌండ్ (శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ వాకింగ్ గ్రౌండ్)లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరగనున్నది. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ సీఐ ఈ పతాకావిష్కరణ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్లు సహా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు